ప్రచురణార్హమైన

**భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము**

**సివిల్ అప్పిలేట్ అధికార పరిధి**

**సివిల్ అప్పీల్ నెం.345-350/2012**

**అనిల్ మిండా మరియు ఇతరులు ... అప్పీలుదారులు**

**వర్సెస్**

**ఆదాయపు పన్ను కమిషనర్ ...ప్రతివాది**

**తీర్పు**

**ఏం.ఆర్.షా, న్యాయమూర్తి.**

1. ఆదాయపు పన్ను చట్టము , 1961 (ఇక మీదట 'చట్టం' గా చెప్పబడుతుంది) సెక్షన్ 132 క్రింద తనిఖీ చేయడానికి చివరగా అధికారం ఇచ్చిన నెలాఖరి నుండి , సంబంధిత మదింపుదారులు విషయంలో రెండు సంవత్సరాలలోపు మదింపు పూర్తి కానందున జారీ అయిన మదింపు ఉత్తర్వులు కాల పరిమితి దాటినవని ఆదాయపు పన్ను అప్పిలేటు ట్రిబ్యూనల్ కొత్త డిల్లీ (సంక్షిప్తంగా ఐ.టి.ఏ.టి ) ఉత్తర్వులను, రెవెన్యూ వారు ఢీల్లీ హైకోర్టు డివిజన్ బెంచ్ ముందు అప్పీలు చేయ్యగా 2009 సంవత్సరం ఐ.టి.ఏ నెం.582 మరియు ఇతర అనుబంధ అప్పీళ్లను అనుమతించి 14.09.2010 నాడు ఉమ్మడి తీర్పు ద్వారా ఐ.టి.ఎ.టి జారీ చేసిన ఉత్తర్వులు ప్రక్కన పెట్టింది. ఈ డిల్లీ హైకోర్టు వారి ఆక్షేపిత ఉమ్మడి తీర్పు , ఉత్తర్వు పట్ల అసమ్మ్నప్తి వ్యధతో సంబంధిత మదింపు దారులు ప్రస్తుత అప్పీళ్లను ఎంచుకున్నారు.

2. ఐటిఏ నెం. 582/2009లో హైకోర్టు వెలువరించిన ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వు నుండి ఉత్పన్నమయ్యే వాస్తవాలు, అవి క్లుప్తంగా క్రింది విధంగా సౌలభ్యం కోసం వివరించబడ్డాయి.

2.1 కమలా నగర్‌లోని కెనరా బ్యాంక్‌తో బ్యాంక్ లాకర్‌లో సెర్చ్ చేయడం కోసం చట్టంలోని సెక్షన్ 132(1) కింద రెండు అధికారమిస్తూ వారెంట్లు 13.03.2001 మరియు 26.03.2001న

జారీ చేయబడ్డాయి. 13.03.2001న అమలు చేయబడిన వారెంట్లు వివిధ తేదీలలో అమలు చేయబడ్డాయి, అవి క్రింది విధంగా ఉన్నాయి:

| | | |
|---|---|---|
| 1. | 13.03.2001 | మొదటగా అధికారమిచ్చినది/సెర్చ్ వారెంట్ జారీ చేయబడింది |
| 2. | 19.03.2001,20.03.2001, 26.03.2001,27.03.2001, 28.03.2001 & 11.04.2001 | పంచనామా డ్రా/ఎగ్జిక్యూట్ చేయబడింది మరియు మొదటి సెర్చ్ వారెంట్ అమలు మరియు పూర్తి చేయబడ్డాయి. |

2.2 13.03.2001 నాటి సెర్చ్ వారెంట్‌ల అమలు సమయంలో , ఆదాయపు పన్ను అధికారులకు బ్యాంకులో మదింపుదారుకు చెందిన బ్యాంక్ లాకర్ గురించి సమాచారం వచ్చింది. అందువల్ల 26.03.2001న, ఆ లాకర్‌ను శోధించడానికి రెండవ అధికారం జారీ చేయబడింది మరియు అదే 26.03.2001నాడు అమలు చేయబడింది. అందువల్ల, మదింపుదారుని కార్యాలయం మరియు నివాసంలో సెర్చ్ కోసం 13.03.2001న వచ్చిన మొదటి అధికారం కొంత కాలం పాటు కొనసాగింది మరియు 11.04.2001న మాత్రమే ముగిసింది మరియు 26.03.2001 నాటి రెండవ శోధన ఆథరైజేషన్ అదే రోజున అమలులోకి వచ్చింది. తేదీ మరియు పంచనామా 26.03.2001న పంచనామా వ్రాయబడింది.

2.3 ఆ తర్వాత , బ్లాక్ మదింపు దాఖలు చేయడానికి సెక్షన్ 158 బిసి, కింద నోటీసు జారీ చేయబడింది. మదింపుదారు తన రిట్ ను దాఖలు చేసి ఏప్రిల్ , 2003లో మదింపు ఉత్తర్వులను జారీ చేయడం ద్వారా మదింపు పూర్తి చేశారు. ఇతర మదింపుదారుల విషయంలో కూడా ఇలాంటి మదింపు ఆదేశాలు జారీ చేయబడ్డాయి. ప్రతివాదులు – మదింపుదారులు ఇతర విషయాలతోపాటు ,

మదింపు కాలపరిమితి దాటినదనే ప్రతిపదికన మదింపు ఆదేశాలను సవాలు చేస్తూ అప్పీళ్లను దాఖలు చేశారు. మదింపుదారుల ప్రకారం , చట్టము సెక్షన్ 158బిఇ కింద సూచించిన విధంగా రెండు సంవత్సరాల పరిమితి , రెండవ అధికారానికి సంబంధించి పంచనామా అమలు చేయబడినప్పుడు అంటే 26.03.2001నుండి లెక్కించబడాలి. ఆ పంచనామా 26.03.2001న వ్రాయబడినప్పటి నుండి, చట్టంలోని సెక్షన్ 158BE(b) కింద సూచించిన రెండు సంవత్సరాల వ్యవధి మార్చి, 2003 నాటికి ముగిసింది మరియు మదింపు ఉత్తర్వు ఏప్రిల్ , 2003లో జారీ చేయబడింది. మూదింపుదారుడి ప్రకారం ఆవిధంగా సమయ పరిమితి దాటింది. మరోవైపు , శాఖ వారి యొక్క అభ్యర్థన ఏమిటంటే , తేదీ 13.03.2001నాటి సెర్చ్ అనుమతికి సంబంధించిన చివరి పంచనామా 11.04.2001న అమలు చేయబడినందున , ఆ తేదీ నుండి రెండు సంవత్సరాల పరిమితిని లెక్కించాల్సి ఉంది, అందువల్ల మదింపు సరిగ్గా సూచించిన పరిమితిలో జారీ చేయబడింది.

2.4 సిటిఐ(ఎ) అప్పీళ్లను కొట్టివేసింది. అయితే, ఐటిఎటి అప్పీళ్లను అనుమతించింది మరియు 26.03.2001న చివరి అనుమతికి సంబంధించి పంచనామా వ్రాయబడినందున సంబంధిత మదింపు ఉత్తర్వులు నిర్దేశిత కాల పరిమితిని దాటుయన్నది. మదింపు ఉత్తర్వులు రెండేళ్ల కాలానికి మించినవని పేర్కుంటూ ఐ.టి.ఏ.టి జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా రెవెన్యూ వారు , హైకోర్టు ముందు ప్రస్తుత అప్పీళ్లను ఎంచుకున్నారు. ఆక్షేపిత ఉమ్మడి తీర్పు మరియు ఉత్తర్వు ద్వారా , హైకోర్టు డివిజన్ బెంచ్ ఈ అప్పీళ్లను అనుమతించింది మరియు సెర్చ్ అనుమతి 13.03.2001 నాటిదైనా చివరి పంచనామా 11.04.2001 అమలు అయిందని రెండు సంవత్సరాల కాల పరిమితి 11.04.2001 నుంచి లెక్కించాల్సి ఉందని పేర్కుంటూ ఐటిఏటి ఆమోదించిన ఉత్తర్వును పక్కన పెట్టింది. హైకోర్టు వెలువరించిన ఆక్షేపిత ఉమ్మడి తీర్పు మరియు ఉత్తర్వు ప్రస్తుత అప్పీళ్ళకు సంబంధించిన విషయం.

3. అప్పీలుదారులు – మదింపుదారుల తరపు న్యాయవాది డాక్టర్ రాకేష్ గుప్తా మరియు రెవెన్యూ తరపున శ్రీ బల్బీర్ సింగ్ ఎ ఎస్ జి హాజరయ్యారు.

3.1 సంబంధిత మదింపుదారుల తరపున హాజరైన న్యాయవాది , కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులలో, సంబంధిత మదింపు ఉత్తర్వులు రెండు సంవత్సరాల కాలం లోపు ఉన్నాయని , అందువల్ల పరిమితిమించలేదని పేర్కొని హైకోర్టు తప్పుపట్టిందని తీవ్రంగా సమర్పించారు.

3.2 ప్రస్తుత కేసులో చివరి అనుమతి 26.03.2001న ఉందని , అందువల్ల చట్టంలోని సెక్షన్ 158BE కి వివరణ 2 ప్రకారం చివరి అనుమతి పరిమితి యొక్క ఆరంభ బిందువుగా ఉంటుందని సమర్పించబడింది. అందువల్ల 13.03.2001 నాటి మొదటి అనుమతి తరువాత తేదీలో అంటే 11.04.2001న అమలు చేయబడినప్పటికీ , దాని వలన ఎటువంటి ఫలితం ఉండదని మరియు పరిమితి వ్యవధిని లెక్కించే ప్రయోజనం కోసం , మొదటి అనుమతి అసంబద్ధం మరియు ఇది "అనుమతి లో చివరిది" అని గుర్తుంచుకోవాలి. ప్రస్తుత కేసులో , చివరి అనుమతి 26.03.2001 నాటిదని అదే తేదీన అమలు చేయబడిందన్ని, అందువల్ల ఆ తేదీ నుండి రెండు సంవత్సరాల వ్యవధిని లెక్కించాలని సమర్పించబడింది.

3.3 సంబంధిత మదింపుదారుల తరపున హాజరైన న్యాయవాది సి.రామయ్య రెడ్డి వర్సెస్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ , (2011) 244 సిటిఆర్126 (కర్న్.) (పేరా 47) ఈ కేసులో కర్ణాటక హైకోర్టు నిర్ణయంపై తన మద్ధతును ప్రకటించారు . **పరిమితి యొక్క వ్యవధిని ఏ లెక్కించాలి అని గట్టిగా సమర్పించారు.**

4. చట్టము యొక్క సెక్షన్ 158బిఇ లోని వివరణ 2 ప్రకారం, ఇది సెర్చ్ కేసు అయినప్పుడు, చివరి పంచనామా రాసిన తేదీ నుండి కాల పరిమితిని లెక్కించాలని రెవిన్యూ తరపున హాజరైన ఎ.ఎస్.జి శ్రీ బల్బీర్ సింగ్ తీవ్రంగా సమర్పించారు. ప్రస్తుత కేసులో, సెర్చ్ ముగి సి చివరి పంచనామా 11.04.2001 పై వ్రాయబడిందని, అందువల్ల రెండేళ్ల పరిమితి కాలం 11.04.2001 నుండి ప్రారంభమవుతుందని సమర్పించబడింది. మదింపుదారుల తరపున సమర్పించిన సమర్పణ ఆమోదించబడితే, ఆ సందర్భంలో , సెక్షన్ 158బిఈ కి వివరణ 2 నుండి అర్థరహితంగా మరియు అనవసరంగా మారుతుందని సమర్పించబడింది. **2 నుండి కి ద్వారా సమర్పించబడింది**

4.1 రెవిన్యూ తరపున హాజరైన ఎ.ఎస్.జి చివరి పంచనామాను పరిమితికి ప్రారంభ బిందువుగా ఇచ్చే ఉద్దేశ్యంతో సెక్షన్ 158బిఇ కి ప్రత్యేకంగా వివరణ 2 చొప్పించబడిందని సమర్పించారు . సెక్షన్ 158బిసి/158బిఇ కింద బ్లాక్ మదింపు పూర్తి చేయడానికి సమయం సెర్చ్ ముగింపు చివరి పంచనామా వ్రాయడంతో సంబంధించి ఉంటుంది మరియు వివిద అనుమతులు జారీ చేసిన తేదీలు కాదు అని సమర్పించబడింది . అధిక సంఖ్యలో అనుమతులు ఇచ్చిన కేసులో , అట్టి వివిద అనుమతులు ఆధారంగా , వివిద తేదిలలో జరిపిన సెర్చ్ లో సంబంధం గల అంశాలు సేకరించబడినప్పుడు, చివరకు మదింపు ఉత్తర్వులు సెర్చ్ సందర్భంగా సేకరించిన మొత్తం అంశాల ఆధారంగా మరియు వ్రాయబడిన పంచనామా ఆధారంగా ఉండాలని సమర్పించబడిన తేదీ సంబంధిత తేదీగా వుంటుంది అని సమర్పించబడినది. తను సమర్పించిన దానికి మద్దతుగా ఎ.ఎస్.జి శ్రీ బల్బీర్ సింగ్ , వి ఎల్ సి ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఇతరులు కమిషనర్ ఆఫ్ ఇన్ కామ్ ట్యాక్స్ మరియు ఇతరులు (2016) 12 ఎస్.సి.సి 32 (26-28 పేరాలు)కేసులో ఈ కోర్టు నిర్ణయం పై బలంగా ఆధారపడ్డారు.

5. సంబంధిత పక్షాల తరపు న న్యాయవాదుల వాదనలను విన్న తర్వాత , ఈ న్యాయస్థానం పరిశీలన కోసం అడిగే చిన్న ప్రశ్న ఏమిటంటే, సెక్షన్ 158బిసి/158బిఇ కింద బ్లాక్ మదింపు కోసం రెండు సంవత్సరాల కాలం పరిమితి చివరిగా రూపొందించిన పంచనామా తేదీ నుండి ప్రారంభమవుతుందా లేదా చివరి అనుమతి తేదీ నుండి ప్రారంభమవుతుందా?

6. పైన పేర్కొన్న సమస్యను పరిశీ లించేటప్పుడు, బ్లాక్ మదింపు ప్రారంభించడానికి సమయ పరిమితిని సూచించే సెక్షన్ 158బిఇ ని ఉదహరించాల్సిన అవసరం ఉంది , ఇది క్రింది విధంగా ఉంది:

“సెక్షన్ 158బిఇ

బ్లాక్ మదింపు పూర్తి చేయడానికి సమయ పరిమితి

(1) సెక్షన్ 158బిసి కింద ఆర్డర్ ఆమోదించబడుతుంది-

(ఎ) సెక్షన్ 132 కింద సెర్చ్ కోసం అనుమతినిచ్చిన నెలాఖరు నుంచి ఒక సంవత్సరం లోపు లేదా సెక్షన్ 132-ఎ క్రింద కోరబడినప్పుడు , ఏదైతే అది , సెర్చ్ కేసులలో అమలుకు పూనుకున్నపుడు లేదా ఖాతా పుస్తకాలు , లేదా ఇతర పత్రాలు లేదు ఏవైనా ఆస్తులు 30 జూన్ 1995 తరువాత కానీ 15 జనవరి 1997 ముందూ కాని కోరినప్పుడు;

(బి) జనవరి 1, 1997న లేదా ఆ తర్వాత సెర్చ్ ప్రారంభించిన సందర్భాలో లేదా పుస్తకాలు లేదా ఇతర పత్రాలు లేదా ఏదైనా ఆస్తులను కోరిన సందర్భంలో , సెక్షన్ 132 కింద సెర్చ్ కోసం లేదా సందర్భానుసారంగా సెక్షన్ 132-A కింద అభ్యర్థన కోసం చివరి అనుమతి అమలు చేయబడిన నెల చివరి నుండి రెండు సంవత్సరాల లోపల.

(2) సెక్షన్ 158-బిడి లో సూచించిన ఇతర వ్యక్తి విషయంలో బ్లాక్ మదింపు పూర్తి చేయడానికి కాలం పరిమితి

( ఎ) 1995 జూన్ 30వ తేదీ తరువాత కానీ 1997 జనవరి 1వ తేదీకి ముందు ప్రారంభించిన సెర్చ్ లేదా ఖాతా పుస్తకాలు లేదా ఇతర పత్రాలు లేదా ఏదైనా ఆస్తులకు సంబంధించి ఈ అధ్యాయం కింద నోటీసు జారీ చేయబడిన నెల చివరి నుండి ఒక సంవత్సరం; మరియు

( బి) 1997 జనవరి 1వ తేదీన లేదా ఆ తర్వాత ప్రారంభమైన సెర్చ్ లకు సంబంధించి లేదా ఖాతా పుస్తకాలు లేదా ఇతర పత్రాలు లేదా ఏదైనా ఆస్తులను అభ్యర్థించినందుకు సంబంధించి ఈ అధ్యాయం కింద నోటీసు ఇవ్వబడిన నెల చివరి నుండి రెండు సంవత్సరాలు.

[ వివరణ 1.—ఈ విభాగం యొక్క ప్రయోజనాల కోసం కాలపరిమితిని పరిగణన చేయుట-

( i) ఏదైనా కోర్టు ఆదేశం లేదా నిషేధాజ్ఞ ద్వారా నిరధారణ ప్రొసీడింగ్ నిలిపివేయబడిన కాలం ; లేదా

(ii) సెక్షన్ 142 యొక్క సబ్-సెక్షన్ (2- ఎ) కింద తన ఖాతాలను ఆడిట్ చేయించుకోవాలని మదింపు అధికారి మదింపుదారుని ఆదేశించిన రోజు నుండి ప్రారంభమయ్యే కాలం మరియు ఆ ఉప-సెక్షన్ కింద అటువంటి ఆడిట్ నివేదికను మదింపుదారు సమర్పించాల్సిన రోజున ముగుస్తుంది; లేదా

(iii) మొత్తం లేదా విచారణలోని ఏదైనా భాగాన్ని తిరిగి తెరవడానికి లేదా సెక్షన్ 129 యొక్క వినాయింపు ప్రకారం మదింపుదారుడికి మరోసారి వినడానికి అవకాశం ఇవ్వడానికి తీసుకున్న సమయం; లేదా

(iv) సెక్షన్ 245–సి కింద సెటిల్మెంట్ కమిషన్ ముందు చేసిన దరఖాస్తును తిరస్కరించిన సందర్భంలో లేదా దానితో ముందుకు సాగడానికి అనుమతించని సందర్భంలో, అటువంటి దరఖాస్తు చేసిన తేదీ నుండి ప్రారంభమై , ఆ సెక్ష న్లోని సబ్ సెక్షన్ (2) కింద, [ప్రిన్సిపల్ కమిషనర్ లేదా కమిషనర్ ద్వారా ] సెక్షన్ 245–డి యొక్క సబ్ సెక్షన్ (1) ఆర్డర్ అందుకున్న తేదీతో ముగిసే వ్యవధి మినహాయించబడుతుందిః

అయితే, పైన పేర్కొన్న వ్యవధిని మినహాయించిన వెంటనే , సెక్షన్ 158–బిసి లోని క్లాజ్ (సి) కింద ఆర్డర్ చేయడానికి మదింపు అధికారికి ఉప–విభాగం (1) లేదా ఉప–విభాగంలో సూచించిన కాల పరిమితి 60 రోజులకంటే తక్కువ ఉన్నప్పుడు –, అటువంటి మిగిలిన వ్యవధి అరవై రోజులకు పొడిగించబడుతుంది మరియు పైన పేర్కొన్న కాల పరిమితి తదనుగుణంగా పొడిగించబడినట్లు భావించబడుతుంది.

[వివరణ 2. ––సందేహాలను తొలగించడానికి, సబ్ సెక్షన్ (1) లో సూచించిన అనుమతి అమలు చేసినట్లు భావించబడునని ఇందు మూలముగా ప్రకటించనైనది:–

(ఎ) సెర్చ్ విషయంలో, ఎవరి విషయంలో అనుమతి వారెంట్ జారీ చేయబడిందో ఆ వ్యక్తికి సంబంధించి చివరి పంచనామాలో నమోదు చేసిన సెర్చ్ ముగిసిన తరువాత;

(బి) సెక్షన్ 132–ఎ కింద కోరిన కేసు లో, పాధికృత అధికారి ద్వారా ఖాతా పుస్తకాలు లేదా ఇతర పత్రాలు లేదా ఆస్తుల వాస్తవ రసీదుపై. ]"

7. ప్రస్తుత సందర్భంలో, మొదటి అనుమతి 13.03.2001న జారీ చేయబడింది, ఇది చివరికి మరియు అంతిమంగా 11.04.2001న పంచనామాగా ముగిసింది లేదా పూర్తయింది . అయితే , మధ్యలో ఒక లాకర్కు సంబంధించి 26.03.2001 నాటి మరొక అనుమతి ఉంది మరియు అదే 26.03.2001 లోనే అమలు చేయబడింది మరియు దాని కోసం పంచనామా 26.03.2001 లో రాయబడింది. అయితే, 13.03.2001 నాటి అనుమతికి సంబంధించి రాసిన పంచనామా చివరగా 11.04.2001న రాయబడింది. వివిఎస్ ఫైనాన్స్ లిమిటెడ్ (పైన పేర్కొన్న) విషయంలో ఈ కోర్టు గమనించిన మరియు పేర్కొన్నట్లుగా , సంబంధిత తేదీ పంచనామా రాసిన తేదీ అవుతుంది కానీ అనుమతి జారీ చేయబడిన తేదీ కాదు. సెర్చ్ సమయంలో సేకరించిన అన్ని విషయాల ఆధారంగా మరియు సంబంధిత పంచనామా/ల ఆధారంగా బ్లాక్ మదింపు కార్యకలాపాలు ప్రారంభించబడతాయన్నది వివాదం చేయలేనిది . అందువల్ల , చివరిగా చేసిన పంచనామ తేదీని సంబంధిత తేదీ అని చెప్పవచ్చు మరియు బ్లాక్ మదింపు చర్యలు పూర్తి చేయడానికి , రెండు సంవత్సరాల పరిమితి ప్రారంభ బిందువుగా చెప్పవచ్చు.

8. రెండు సంవత్సరాల పరిమితి ప్రారంభ పరిగణనకు తీసుకునట్లయితే, స్థానం కోసం చివరి అనుమతి తేదీని పరిగణించాలని సంబంధిత మదింపుదారుల తరపున సమర్ప ణ , ఆ సందర్భంలో, సెక్షన్ 158బిఈకి వివరణ 2 యొక్క మొత్తం లక్ష్యం మరియు ఉద్దేశ్యం నకు భంగకరమవుతుంది. చెప్పిన సమర్పణ ఆమోదించబడితే , ఆ సందర్భంలో , పరిగణించవలసిన విషయము ఏమిటంటే , చివరి పంచనామా తర్వాత సెర్చ్ సమయంలో సేకరించిన వాటికి ఏమి జరుగుతుం దనేది అనేక సెర్చులు ఉండవచ్చునన్న దానిపై అభ్యంతరం ఉండదు. అందువల్ల , చివరిగా రూపొందించిన పంచనామ తేదీ రెండు సంవత్సరాల కాలపరిమితిని పరిగణనలోకి తీసుకోవడానికి సంబంధిత తేదీ అని, అనుమతి యొక్క చివరి తేదీ కాదని హైకోర్టు తీసుకున్న అభిప్రాయంతో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాము.

9. పైన పేర్కొన్న కారణాల దృష్ట్యా , ఈ విజ్ఞప్తులన్నీ విఫలమవుతాయి మరియు అవి కొట్టివేయతగినది మరియు తదనుగుణంగా కొట్టివేయబ డ్డాయి. అయితే , కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులలో, ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేదు.

.......న్యాయమూర్తి.
[ఎం. ఆర్. షా]

......న్యాయమూర్తి.
[సి. టి. రవికుమార్]

న్యూ ఢిల్లీ;
మార్చి 24, 2023.